# ఆఖరి తప్పు

**మంథా వెంకటరమణారావు**

[స్థలం రైల్వేస్టేషను. కూలీలకేకలు, అమ్మకపువాళ్ళ అరుపులు, ప్రయాణీకుల గోల, ముష్టివాళ్ళ దీనాలాపాలు ఇంజన్ల కూతలు.

ఇంతలో లౌడ్‌స్పీకర్‌లోనుండి బొంగురుగా ఒక కంఠం.

"మద్రాసు మెయిలు మరొక ఐదునిమిషాలలో బయల్దేరుతుంది." ఒక కంపార్ట్‌మెంట్ తలుపు తెరుచుకుంటుంది.]

ఒకవ్యాపారి: వెంకట్రావ్ గారూ, భోజనం చెయ్యకపోయినా ఫలహారం ఏమన్నా పుచ్చుకోరూ?

వెంక: రాజమండ్రీలో పూర్తిగా టిఫిన్ తీసుకునే ఎక్కాను బండి. ఆకలిగాకూడా అనిపించడంలేదు. మరోగంటకల్లా మాఊరు.

వ్యాపారి: సరే మీఇష్టం.

వెంక: ఎలా ఉంది బెజవాడ భోజనం?

వ్యాపా: ఈ స్టేషను భోజనాలమీద నాకదోరకమైన విరక్తిభావం ఉండేది - మానేరుకదూ. మరి ఇన్నిసార్లు వ్యాపారరీత్యా ఈఊరుమీంచి వెళ్ళేరు. ఇంతవరకు ఇక్కడ భోంచెయ్యలేదు. ఇదే మొదటిసారి.

వెంక: విరక్తి తప్పక కలుగుతుంది లెండి. ఇంట్లోలా ఉంటుందా?

వ్యాపా: మీకాశ్చర్యం వెయ్యొచ్చు. ఇంట్లోకన్నా బాగుంది.

వెంక: ఇంట్లోకన్నా బాగుందా? నాకు నమ్మకం లేదు.

వ్యాపా: ఓసారి తినిచూడండి.

వెంక: అయితే అదృష్టవంతులే. సంక్రాంతి అయినందుకు ఇంట ఉండకపోయినా మంచి భోజనం దొరికింది.

వ్యాపా: పీకలమీది పనికాబట్టి ... లేకపోతే కదిలేవాడినా? ఈ వ్యాపారంలో ఎప్పటిదప్పుడు తెగిపోతేనే కాని...

వెంక: మీరు దిగాల్సిన స్టేషన్ ఇంకా ఎంత దూరం ఉంటుంది?

వ్యాపా: మనమిద్దరమే ఉన్నట్టుంది పెట్టెలో. అయినా సంక్రాంతిపూటా ఎవడు బయల్దేర్తాడు లెండి. ఎవడో నాలాటి దరిద్రుడు తప్పించి...మీరు కలవరండోయి. హహహ. మాదంతా డబ్బుగురించి ప్రాకులాట.

వెంక: (గొంతు తగ్గించి) పోలీసులా ఉన్నారెవరో ఆయన...ఆ మూడోసొరుగులో మీదని పడుకున్నారు.

వ్యాపా: (బాగా గొంతు తగ్గించి) పోలీసా. అయినా ఈ కొత్తరకం పెట్టెలు చాలా గమ్మత్తుగా ఉన్నాయి. ఈ సొరుగులూ అవీను. పక్కసొరుగులో ఎవరున్నదీ తెలీదు. (రైలుకూత పెట్టి కదుల్తుంది)

వెంక: (ఆత్రంగా) ఎవరా అమ్మాయి. మనపెట్టవేపే పరుగెత్తుకొస్తోంది?

వ్యాపా: ఆఁ? అర్రెర్రె. ఉండండుండండి. తలుపు తీస్తున్నా.

వ్యాపా: ఆ బ్యాగ్ ఇలా ఇవ్వండి ముందు. తొందరొద్దు...జాగర్త. (ఆమె రైలెక్కుతుంది. బాగా ఆయాసంతో ఒగర్పు వస్తుంది)

వ్యాపా: ఆలస్యంగా వచ్చినట్టుంది...

స్త్రీ: (మౌనం)

వ్యాపా: బాగా అలసిపో[illegible]రు.

స్త్రీ: (మౌనం)

వెంక: (మృదువుగా) మీరింక గాభరా పడనవసరం లేదులెండి. రైలందుకున్నారుగా.

స్త్రీ: (మౌనం)

వ్యాపా: ఇవాళ పెట్టంతా ఖాళీయే. కూర్చోండి.

స్త్రీ: (ఇంకా ఒగరుస్తూనే) దేముడు నిజంగా రక్షించేడు.

వ్యా: (సరిగ్గా వినబడక) క్షమించాలి. ఏమన్నారు?

స్త్రీ: బండిని అందుకోడం నా అదృష్టం.

వ్యా: మీకూ చాలా తొందరపనే అయి ఉండాలి. లేకపోతే పండగపూటా...

స్త్రీ: (మెల్లగా) ఔను... రోడ్డుమీద నిజంగా పరుగెత్తడమే అయింది.

వ్యా: (ఆశ్చర్యంగా) రిక్షాలో రాలేదూ?

స్త్రీ: (కొద్దిగా ఊరుకుని) సైకిల్ రిక్షా టైర్ బద్దలయింది. స్టేషన్ ఇంకో ఫర్లాంగుందనగా...ఫర్లాంగేకదా నడిచేద్దామనుకున్నాను. నిజంగా బండిదొరకడం...

వ్యా: పాపం. బాగా అలిసిపోయేరు. ప్రయాణం ఉందీఅంటే గంట ముందునుంచీ స్టేషన్లో వెళ్ళికూర్చుంటాన్నేను. రైల్లో కూర్చునేవరకూ అది తప్పిపోతుందన్న బెంగే. ఎంతవరకూ వెళ్తారు?

స్త్రీ: మద్రాసు.

వ్యా: మద్రాసే?

స్త్రీ: వింతగా అడుగుతున్నారేం!

వ్యా: ఒంటిగా వెళ్తున్నారే?

స్త్రీ: ఏం? వెళ్ళకూడదా?

వ్యా: (ఊరుకొని) మద్రాసులో మీ ఇల్లా?

స్త్రీ: ఊహు

వ్యాపా: బెజవాడనుకుంటాను. మద్రాసులో చదువుతున్నారేమో...

స్త్రీ: (నీరసంగా) కాదు.

వ్యాపా: ఎవరన్నా బంధువులుకాని పండక్కి రమ్మని నిర్బంధించేరా?

స్త్రీ: (గద్గదస్వరంతో) ఊహుఁ.

వ్యాపా: (ఆశ్చర్యంగా) మీదీ ప్రాంతం కాదూ? అర్రెర్రె. ఎందుకలా కంటనీరు పెట్టుకుంటున్నారు? ఏమన్నా కష్టం[illegible] మాటన్నానా? క్షమించండి.

స్త్రీ: (దుఃఖంమధ్య) లేదు. మీ[illegible] అనలేదు...(వెక్కి వెక్కి ఏడుస్తుంది)

వ్యాపా: (బాధతో నిండిన గొంతుతో) అరెరె, ఎందుకలా ఏడుస్తారు? ఏదన్నా కష్టంలో ఉన్నారా? బాధలేదు. నాతో చెప్పండి. మా పిల్లలాటివారు.

స్త్రీ: (మరింతకుమిలి కుమిలి ఏడుస్తుంది)

వ్యాపా: మనస్సు స్థిమితపడ్డాక చెప్పండి. ఎప్పటి కెవరి కెలాంటి కష్టాలొస్తాయో చెప్పలేం. ఏబాధ కలుగుతుందో కనుక్కో[illegible]లేం. మనిషిగా పుట్టాక నాకూ గుండెన్నది ఉంది. గుండె రక్తమేకాకుండా దయకూడా చిమ్మాలని మా గురువుగారన్నారు. నాకు చేతయిన సాయమేమన్నా చేస్తాను.

(ఆమె ఇంకా ఏడుస్తుంది)

ఊరుకోండి, మీబాధ చెప్పండి. నిజంగా ధైర్యవంతులని మొదట అబ్బురపడ్డాను. ఇంతేనా ధైర్యం.

స్త్రీ: (తేరుకొని) ఇంత...దయతో నిండిన గొంతువిని ఎన్నాళ్ళయింది?

వ్యాపా: అబ్బే దయకేముంది, ఇది వ్యాపారంలాటిదే. ఇచ్చి పుచ్చుకోడం... నేను మీకు సాయపడితే దేముడు నాకు సాయపడతాడన్న ఆశ. అంతే మరి. నాకు లాభం లేదనుకోకండి. అప్పుడే నవ్వు మానేశారా? ఇంతకీ మీ రెందుకంత బాధపడ్డారు. ఇష్టంలేకపోతే చెప్పబోకండి.

స్త్రీ: (వికారంగా) పండగ! [illegible]

...గానే దుఃఖం పొర్లి వచ్చింది...ఎందుకు.. బంధువులు (ఏడుపు బిగపట్టుకొని) నా కెవ్వరూ...లేరు. (ఏడ్చేస్తుంది.)

వ్యాపా: (విస్తుపోయి) అఁ....

స్త్రీ: (కాస్సేపటికి ఏడుపు ఆపుకుంటుంది) మీ కాశ్చర్యం వెయ్యొచ్చు.

వ్యాపా: అవును. చాలా ఆశ్చర్యంగా ఉంది:

స్త్రీ: చాలాసా?

వ్యాపా: ఔను. మొదట ఒకలా అనుకున్నాను. ఇంకోలా అయినందుకు చాలా ఆశ్చర్యం వేసింది...మీకు ఎవ్వరూ లేరా?

స్త్రీ: ఉహుఁ...

వ్యాపా: చాలా వింతగా ఉందే... క్షమిస్తే...మీకు వివాహం...

స్త్రీ: (గద్గద స్వరంతో) ఉహుఁ.

వ్యాపా: రుమాలిందండి ... కళ్లొత్తుకోండి. అంతగా అధైర్యపడి కన్నీళ్ళు కార్చకండి ఒంటికి మంచిది కాదు.

(కొంతసేపు మౌనం)

ఇదంతా ఒక నాటకం.

స్త్రీ: (బెదురుగా)—అఁ....

వ్యాపా: ఈ జీవితం ఒక నాటకం. మనని ఆడిస్తున్నవాడెవడో ఉన్నాడనుకుంటాం. ఉన్నాడేమో కూడా. మనకి కనుపించడు.

స్త్రీ: (స్తిమితపడి) చెపుతే మీరు నమ్మలేరు...నాకన్నా ఎక్కువ కష్టాలు వచ్చిన వాళ్లు లేకపోలేదు. కష్టాలెప్పుడో ఓనాడు పోతాయంటారు.

వ్యాపా: పోతాయి. వాటికి మనంఅంటే విసుగు పుడుతుంది ఓనాటి కన్నా.

స్త్రీ: కాని నేనంటే వాటికి ప్రత్యేక ఆకర్షణ ఉన్నట్టుంది. నాలో అవి ఎప్పటికీ నివాస మేర్పరచేసుకున్నాయి. (ఏడుస్తుంది)

వ్యాపా: అలా అని ధైర్యం వదులుకుంటే మరీ బాధ. ధైర్యం లేని మనుష్యులంటే వాటికి సరదా. రోజులు మారతాయి రాత్రి ఎప్పుడూ చీకటిగానే ఉండిపోతుందా?...అయితే బెజవాడలో మీరు ఏం చేస్తున్నట్టు ఇన్నాళ్లూ?

స్త్రీ: ఎన్నాళ్లో కాదు. మూడు రోజులే.

వ్యాపా: ఇంతేనా. అయితే మరి...

స్త్రీ: నా కథ చెప్పి మిమ్మల్ని శ్రమ పెట్టలేను.

వ్యాపా: శ్రమ అంటే నే నొప్పుకోను.

స్త్రీ: మాది ఈస్ట్ బెంగాల్.

వ్యాపా: పాకిస్తానా?

స్త్రీ: విభజనకు పూర్వం.

వ్యాపా: అయితే మీరు...

స్త్రీ: నాకన్నా పెద్దవారు.. మీరు అని నన్నన కండి.

వ్యాపా: (నవ్వి) ఓ...ఫరవాలేదు.

స్త్రీ: ఈ విభజనముందునుంచీ ఆరంభమయ్యాయి కష్టాలు...మేం స్థితిమంతులం.

వ్యాపా: మాటలనిబట్టే తెలుస్తోంది.

స్త్రీ: తల్లి చిన్నప్పుడే పోయింది. మా నాన్నగారు జనపనారలో పెద్ద వ్యాపారస్థులు.

వ్యాపా: ఓహో. మీదీ వ్యాపారమే..

స్త్రీ: ఔను. నా కిద్దరు అన్నలు. నేనంటే వాళ్ళకి ప్రాణం. హిందూ ముస్లిమ్ అల్లరకి అన్నలిద్దరూ బలైపోయారు. (వెక్కి వెక్కి ఏడుస్తుంది).

వ్యాపా: ఎంత ఘోరం. ఎంత ఘోరం జరిగిపోయింది?

స్త్రీ: ఇద్దరూ ఒకరోజునే. (తిరిగి ఆమె ఏడుపు)

వ్యాపా: ఔను. చాలా అత్యాచారాలు జరిగిపోయేయి. మేమంతా పేపర్లలో చూడ్డమే కాని...అయ్యయ్యో, ఎంత పని అయిపోయింది.

స్త్రీ: మా నాన్నగారు బెంగపెట్టుకుని మంచం పట్టేరు... కొన్ని నెలలకి కాని తేరుకోలేదు.

వ్యాపా: అవును పాపం. ఎంత దెబ్బ.

స్త్రీ: తరవాత ఈ విభజన. ఆస్తిపాస్తులన్నీ వదిలి కట్టుగుడ్డలతో కలకత్తా వచ్చేసేం. ఇన్నాళ్ళూ అక్కడే ఉంట.

వ్యాపా: అయితే మీ రిప్పుడు కలకత్తా నించి బెజవాడ వచ్చేరన్నమాట.

స్త్రీ: ఔను.

వ్యాపా: మీ నాన్నగారు తిరిగి వ్యాపారం మొదలు పెట్టారా?

స్త్రీ: ఏం పెట్టి? నేను స్కూలు ఫైనలు పాసయాను. బెంగాలీ వచ్చు. అక్కడే ఒక గరల్ స్కూలులో మిస్ట్రెస్‌గా చేరేను.

వ్యాపా: మీ రాపాటి చదువుకోడం నిజంగా చాలా ఉపయోగించింది చూసేరా.

స్త్రీ: మూడు నెలల్కితం మా నాన్నగారు పోయేరు.

వ్యాపా: అయ్యో ఎంత పని! ఎన్ని కష్టాలు.

స్త్రీ: దేశంకాని దేశంలో ఒంటిగా ఉండడం నాకు మనస్కరించలేదు. స్త్రీ ఒంటరిగా ఉంటోందనగానే...అందులో ఆ తెలియని జాగాలో...

వ్యాపా: మరి కాదూ?...మీ కెవరన్నా ఏమన్నా బాధ కలిగించేరా?

స్త్రీ: (సందేహిస్తూ) ఆ స్కూలు మేనేజరు...అతన్ని తప్పించుకు తిరిగేందుకు ఎంతో ప్రయత్నం కావాల్సొచ్చేది... నాకా ప్రదేశం అంటేనే భయం, అసహ్యం పుట్టేయి...తిరిగి మన ప్రాంతంలో పడి మన మాటవిని మన మనుష్యుల్ని చూసేక పోయిన ఆత్మీయులంతా వచ్చినట్లుగా అనిపించింది...

వ్యాపా: నిజంగా అలానే ఉంటుంది. మన భాష చెవినిపడ్డాక ప్రాణం లేచి రాదూ మరి?

స్త్రీ: ఇక్కడ ఒంటరిగా ఉండేందుకు నాకు జంకులేదు...కాని... నా అన్నలు.. మా స్థితి...ఇవీ జ్ఞాపకానికొస్తే...(ఆమె ఏడుస్తుంది - రైలు కూత పెడుతుంది).

వ్యాపా: నీ సంగతి వింటూఉంటే నాకు చాలా బాధ కలుగుతోంది... నేను దాన్ని మాటల్లో చెప్పలేనేమో...

స్త్రీ: మీరు ఓదారుస్తూఉంటే మా నాన్నగారు మాట్లాడేటట్టనిపిస్తోంది...మనస్సుకి ఎంతో హాయిగా ఉంది...గుండె తేలికబడుతోంది....

వ్యాపా: మీ ఇళ్లు ఆస్తి తిరిగి నీకు రాకపోయినా, వాటి విలువ నీకు ముట్టిపోతుంది. మన ప్రభుత్వం తగినచర్య తీసుకుంటోంది.. ఫరవాలేదు. అయితే మరిప్పుడు ఏం చెయ్యదల్చుకుంటున్నావ్?

స్త్రీ: కలకత్తాలో ఉన్నప్పుడే టైపు నేర్చుకున్నాను.

వ్యాపా: భలే మంచిపని చేసేవు... ఏదన్నా విద్య చేతిలో ఉండడం చాలా ఉపయోగం...

స్త్రీ: టైపిస్టుగా ఎక్కడన్నా ఉద్యోగం దొరకొచ్చునని బెజవాడలో ఈ మూడు రోజులూ తిరిగేను. కాని లాభం లేకపోయింది...

వ్యాపా: [?] ఉద్యోగమేనా?

స్త్రీ: మరేం చెయ్యడం?

వ్యాపా: నిన్ను చూస్తే నిజంగా నాకు దుఃఖమొస్తోంది. పెళ్లిచేసుకొని... కళకళలా ఇల్లు చూసుకోవల్సిన వయస్సులో...నిన్ను నువ్వు ఆదుకోవల్సొచ్చింది ... అంతే చేసుకున్న కర్మ...

స్త్రీ: (విచారంగా) అంతేనంటారా?

వ్యాపా: ఉత్తినే మాటవరసకన్నాను. అదొక ఊతపదంలాటిది ... అంతా ఇలా జరగాలి అని రాసిపెట్టి ఉంటుందా? దాని మానాన అది లాటరీలా జరిగిపోతూ ఉంటుంది ... బెజవాడలోనే దొరకలేదా ఉద్యోగం?

స్త్రీ: ఒకటి రెండుచోట్ల అవకాశం ఉండేది...కాని ఎందుకూ చాలనిజీతం...

వ్యాపా: ఔను మరి ... ఉండడానికీ, తిండికీ, బట్టకీ అన్నా చాలాలికదా?

స్త్రీ: మద్రాసులో ఏమన్నా వీలుంటుందేమోనని ... అక్కడైనా మనస్సుకి కొంత హాయిగా కూడా ఉండొచ్చు...



"ఏమి జన్మం బేమి జీవనమూ..."

ఫొటో: ఎ. వి. ప్రసాద్ —విజయవాడ.

వ్యాపా: నేనూ విన్నాను. మద్రాసులో హాయిగానే ఉంటుందని ... కాని ఇదే మొదటిసారనుకుంటాను ... నువ్వెక్కడికి వెళ్లడం?

స్త్రీ: ఇదివరకెప్పుడూ వెళ్లలేదు.

వ్యాపా: నా కెందుకో మనస్సులో అందోళనగానే ఉంది ఒక్కర్తెవి నువ్వు వెళ్లడం.

స్త్రీ: ఫరవాలేదు. ఏదోలా....

వ్యాపా: అలా అనబోకు. అసలే దగాకోరని వినడం...అందులో ఆడది ఒంటిగా కానొస్తే మరీదగా .. (రైలు వేగం తగ్గుతుంది) నేను దిగేస్టేషను వచ్చేసింది.

స్త్రీ: (బాధగా) అప్పుడేనా. మాట్లాడుతూంటే మీరు మా ఊరువాళ్లనే అనిపిస్తోంది

............

వ్యాపా: కంట తడిపెట్టుకోకు...అన్నింటికీ వాడే ఉన్నాడు...ఫరవాలేదు. ఏమీ అనుకోకపోతే ఒక్కమాట అడుగుతాను.

## ★ ఆఖరి తప్పు ★

స్త్రీ: (వింతగా) అనుకోవడమా? మీ రడుగుతేనా?

వ్యాపా: సరే - ఇంక ఎలానూ స్టేషన్ ఒచ్చేసింది ... నువ్వు వెళ్ళేది పైఊరు. ఉద్యోగం వెంటనే దొరకొచ్చు...కొన్ని రోజులూ పట్టవచ్చు...డబ్బుకేం ఇబ్బంది లేదుకద.

స్త్రీ: డబ్బు కా?

వ్యాపా: ఔను.

స్త్రీ: ...ఫరవాలేదు...

వ్యాపా: నా కెందుకో నమ్మకం చాలటం లేదు... చెప్పేందుకు జంకుతున్నావ్?

స్త్రీ: లేదు... నేను జంకటం లేదు.

(రైలు ఆగుతుంది)

వ్యాపా: అయ్యో ఎందుకలా మళ్లా కంటనీళ్లు... నేనూ పిల్లలు ఉన్నవాణ్ణే. కష్టాలంటే ఏమిటో నాకూ తెలుసు... పై ఊళ్లో డబ్బు తక్కువైతే ఎందుకూ కూరం. అందులో ఆడదానిని...ఇంకోలా అనుకోకు...

స్త్రీ: డబ్బా...

వ్యాపా: కాదు, సహాయం. ఈ కాలంలో సాయపడేది ఒక్క మాటే కాదు. ఇప్పుడు నీకు అవసరం లేకపోయినా ఒకసమయంలో ఎప్పుడైనా దీనికి అవసరం ఉంటుంది. ఈ ముప్పై ఉంచుకో...

స్త్రీ: ఒద్దొద్దు...డబ్బివ్వకండి...నేను పుచ్చుకోలేను.

వ్యాపా: అయితే నా మనస్సుకి కష్టం కలిగిస్తావా?

స్త్రీ: మీరు ఇందాకా అంతగా ఓదారుస్తూ మాట్లాడితే మానాన్నగారు దగ్గరున్నట్లనిపించింది. మనస్సెంతో తేలికపడింది. డబ్బు పుచ్చుకుంటే అది పోతుంది.

వ్యాపా: ఇది అప్పు. అప్పుకింద ఈ డబ్బు ఉంచుకో. ఉద్యోగం అయ్యేక పంపుదువుగాని. ఊఁ...మరి అడ్డు చెప్పకు. (నోట్లుతీసి అందిస్తాడు).

స్త్రీ: (సంకోచంగా అందుకుంటూ) మీరు అనవసరంగా...

వ్యాపా: ఛా...ఛా ... మరింకో మాట ఒద్దు. అన్నట్టు అడగడం మరిచేను. అక్కర్లేకపోయినా తెల్సుకుంటే మరింత సన్నిహితంగా ఉంటుంది. నీ పేరు?

స్త్రీ: కమల.

వ్యాపా: వెళ్ళొస్తాను కమలా. పంతులుగారూ వెళ్లొస్తాను...మీకు తగని సిగ్గులా ఉంది. నోట ఒక్కమాటన్నా రాల్చలేదే.

వెంక: (సిగ్గుపడుతూ) అబ్బే, అదేం కాదులెండి. సెలవ్. (రైలు కూతవేసి కదుల్తుంది).

స్త్రీ: నమస్కారం ... మీరు చేసిన సహాయం...

వ్యాపా: (ప్లాట్‌ఫారంమీంచి) చాలు. చాలు. అంతటితో ఆపు. (రైలు వేగం ఎక్కువౌతుంది).

స్త్రీ: అయ్యో. అన్నట్టు ఆయన అడ్రస్ తీసుకోలేదు. ఎలా ఇప్పుడు? (వెంకట్రావు కేసి తిరిగి) నే నాయనదగ్గర డబ్బు పుచ్చుకోడం సరిగా లేదనుకుంటున్నారా?

వెంక: (సిగ్గుపడుతూ) అబ్బెబ్బే, అదేమీ అనుకోటం లేదు.

స్త్రీ: అతనిదగ్గర ఇలా డబ్బు పుచ్చుకోడం మంచిది కాదేమో.

వెంక: ప్రతీవారికీ ఎప్పుడో ఒకప్పుడు సహాయం కావల్సివస్తుంది.

స్త్రీ: నామట్టుకి నా కెందుకో మంచిది కాదేమో అనిపిస్తోంది.

వెంక: బాగా బతిగాక ఇలా ఒకరి సహాయం పొందడం మీకు కష్టంగానే ఉండొచ్చు.

స్త్రీ: ఆ గర్వం ఏనాడో పోయింది. నా కష్టమ్మీద సంపాదించుకున్నప్పుడు మనస్సు ఎంతో హాయిగా ఉంటుంది.

వెంక: స్నేహభావంతో అత నిచ్చినప్పుడు పుచ్చుకోడంలో తప్పేమీ లే[illegible].

స్త్రీ: కాని ఇప్పుడు నే నేదో అతనికి ఋణపడినట్టుంది.

వెంక: కృతజ్ఞత. అది అతను కోరలేదు. మీరు చూపనక్కరలేదు.

స్త్రీ: ఎంతమాటన్నారు. ఒకరు మీకు సాయపడితే అందుకు కృతజ్ఞత చూపడం మీ బాధ్యత కాదా? (కొంతసేపు మౌనంగా ఉండి) ఇవా ళెంత చలిగా ఉంది!

వెంక: అలా కిటికీలోనుంచి అవతలి తల పెట్టి ఉండకండి. చలిగాలి, మంచు, జలుబు చేస్తుంది.

స్త్రీ: ఆపాటిదానికి బాధలేదు. దానికే భయపడితే ఇంక బతికినట్టే.

వెంక: బెంగాలులో చలి ఎక్కువా?

స్త్రీ: మీ రేపాటి తట్టుకోగలరో దలికి నేనూ అంతే. పట్టుదల. కాని ఇలా చీకట్లోకి చూడాలనిపిస్తుంది. చెమ్కీలలా ఆ నక్షత్రాలు, ఈచీకటి, ఎందుకో మనస్సు బరువుగా ఉంటుంది. బెంగగా ఉంటుంది.

వెంక: రైల్లో ప్రయాణం చేస్తూఉంటే నాకూ అలానే ఉంటుంది. కాని నా మనస్సుకి ఏవో బంధాలు విడ్డట్టుంటాయి.

స్త్రీ: టయిమెంతయింది?

వెంక: అర్రె. వాచీ ఆగిపోయింది. కీ ఇవ్వడం మరిచిపోయేన్లా ఉంది.

స్త్రీ: ఫరవాలేదు లెండి. రేపు ఉదయానికల్లా మద్రాసు. (మౌనం)

వెంక: (జంకుతూ) నేనొక చిన్నమాట చెప్తాను. వింటారా?

స్త్రీ: చెప్పండి.

వెంక: మీకు...అభ్యంతరం లేకపోతే... ఇంకోలా అనుకోకపోతే....నాకు చేతనయినమట్టుకు మీకు సాయపడాలని ఉంది.

స్త్రీ: (బెదురుగా) సాయమా? ఒద్దొద్దు. డబ్బుమాత్రం ఇవ్వబోకండి.

వెంక: ఊహుఁ. డబ్బు కాదు. డబ్బు కాదు. అయినా మీ కిష్టముంటేనే. మద్రాసు మీకు కొత్తకనక.

స్త్రీ: (మౌనం)

వెంక: నాకు దగ్గరి స్నేహితు డొకాయన, ఆయన చెల్లెలు, ఇద్దరూ అక్కడ మెడిసిన్ చదువుతున్నారు. వాళ్లు వేరేగా ఇల్లు అద్దెకి తీసుకొని ఉంటున్నారు. నేను ఉత్తరం ఇస్తాను.

స్త్రీ: ఉత్తరమా? దేనికి?

వెంక: మీ రక్కడ ఎన్నాళ్లున్నా ఫరవాలేదు. అందులోకీ ఆవిడ ఎంతో సంతోషిస్తుంది. చాలా సరదాఅయినమనిషి ఆవిడ. ఏమంటారు?

స్త్రీ: (మౌనం)

వెంక: నామాట కాదనకండి.

స్త్రీ: మీ సాయాన్ని కాదనలేను. కాని ...తెలియనివాళ్లతో ఉండడం అంటే నాకేదో స్వేచ్ఛ లేనట్టుంటుంది.

వెంక: మీ కాబాధేమీ లేదు వాళ్లతో... ఎంతయినా స్వేచ్ఛగా ఉండొచ్చు. వెళ్లేక మీకే తెలుస్తుంది. ఏం?

స్త్రీ: నామీద మీ కెందు కింతదయ?

వెంక: (మౌనం)

స్త్రీ: వరదలో కొట్టుకుపోయే రెమ్మలాంటి బతుకు నాది. అది కొట్టుకపోకుండా ఎంతకని ఎవ రాపగలరు? పోయిపోయి ఏదో సుడిగుండంలో పడి అక్కడ అలా తిరుగుతూ ఉండిపోతుంది. అప్పుడెవరెంత దయ చూపెట్టినా సహాయం చేసినా లాభం లేదు. (మౌనం)

వెంక: కన్నీళ్లెందుకు కారుస్తారు.

స్త్రీ: అంతకన్న చెయ్యగలిగే దేమీ లేదు.

వెంక: మీ రలా అధైర్యపడకండి. మీ ముఖం చూస్తే అనిపిస్తోంది. మీకు సహాయం ఎవరన్నా ఎక్కడన్నా చేస్తారని. మిమ్మల్ని ప్రపంచం అసహాయురాలినిగా వదలేయదు.

స్త్రీ: నామీద సానుభూతివల్ల మీ కలా అనిపిస్తోంది.

వెంక: సానుభూతి కాదు...మీరు ఎన్నో ఏళ్లతరబడి నాకు తెల్సుననిపిస్తోంది. పరిచయమై ఒక గంట అయినా...(ఆవేశంతో గొంతు తగ్గించి) ఏదో శక్తి నా మనస్సు నిండుతోంది...మీ కళ్లలోనూ అదే శక్తి....

స్త్రీ: నా కన్నీళ్ళు చూచి మీ రెందుకంత ఆవేశపడతారు? కన్నీళ్లు కారిపోయాక నాలోని బరువు తగ్గిపోతుంది. మనస్సు తేలికపడుతుంది. అందుకే అవి ఉద్దేశింపబడ్డాయేమో. వాటిని చూసి మీ రావేశం

పొందకండి. మగాళ్లు మీరు కన్నీరు కార్చలేరు.

వెంక: మీరు నన్ను వెర్రివాడిని అనుకుంటారేమో. కాని...మీ కన్నీళ్లే కాదు.. మీ ముఖంలోని ప్రతి అనుభూతి...మీ కళ్ళలోని వెలుగు, మీ పెదవులలోని జీవం నాకు ఎన్నేళ్లనుంచో తెల్సినట్టు, వాటితో పరిచయమున్నట్టు అనిపించేయి. నన్ను వాటికి ఆత్మీయుల్నిగా చేసుకున్నాయి.

స్త్రీ: ఆత్మీయత. (మౌనం)

వెంక: ఔను.

స్త్రీ: ఏదో అపోహపడుతూ ఎంత సులభంగా మానసిక బంధాలకి పట్టుబడిపోతున్నారు.

వెంక: అది బంధం కాదు, ఒక అనుభూతి. స్నేహం కూడా ఒక బంధమేనా?

స్త్రీ: తప్పకుండా. అన్నింటికన్నా బలమైనది.

వెంక: కాదు. అది ఆత్మకి ఔన్నత్యాన్నిస్తుంది. పవిత్రతని చేకూరుస్తుంది.

స్త్రీ. (చిరునవ్వుతో) అయితే దానికో మారు పేరుంది. అదిమాత్రం ఉచ్చరించకండి. నాకు నవ్వొస్తుంది. నిజంగా మిమ్మల్ని పిచ్చివాళ్లంటాను.

వెంక: మారుపేర్లు నేనేవీ పెట్టను. కాని...కాని...

స్త్రీ: చెప్పండి.

వెంక: ఎక్కడా ఎప్పుడూ నాకు కనుపించని ఆత్మీయత మీ ముఖంలో కనుపించింది. దగ్గరితనం...ఎప్పుడూ ఆ ముఖానికి అండగా ఉండే జీవితం గడపాలని... (మౌనం) మీరు నన్ను ఇంకోలా....

స్త్రీ: (మెల్లిగా) మీకు కలిగిన భావం మీరు సూటిగా చెప్పేరు. కాని మీరు భ్రమపడుతున్నారు ... ఒక్క సంగతి అడుగుతాను. నా ముఖంలాంటి ముఖం మీ రెప్పుడూ చూడనే లేదా?

వెంక: చూసేను. అంతకన్నా అందమైనవి

స్త్రీ: మీర నే ఆత్మీయత ఆ ముఖాలలో మీకు అగుపించలేదా?

వెంక: లేదు.

స్త్రీ: చెప్పేది వినండి. అప్పుడు నా ముఖం మీరు రోజూ చూసే అందరిముఖం లాటిదే. ప్రత్యేకత ఏమీ లేదు. ఈ అనుభూతి కొన్ని నిముషా లుంటుంది. అది కేవలం జాలివల్లే. (మౌనం)

వెంక: కమలా.

స్త్రీ: (త్రుళ్లిపడి) ఆఁ.

వెంక: నన్ను క్షమించు.

స్త్రీ: దేనికి?

వెంక: నీ పేరు పెట్టి పిలుస్తున్నందుకు. చనువు తీసుకుంటున్నందుకు. కాని నాకు నీతో ఎన్నోఏళ్ళనుంచి పరిచయ మున్నట్టుంది.

స్త్రీ: నాకు నవ్వొస్తోంది.

వెంక: పిచ్చివా డ్ననుకుంటున్నావా?

స్త్రీ: ఎలా అనుకుంటాను? మీరు ఒప్పుకుంటారా?

వెంక: నిశ్చయంగా చెపుతున్నాను. నీబాధలతో నిండిన పాతజీవితం తెల్సుకోకపోయినా సరే, నీ కన్నీరు చూడకపోయినా సరే, నీ కళ్లలో, నీ ముఖంలో నాకు అసన్నిహితత్వం కనిపిస్తోంది. నాకలా అనిపిస్తోంది.

స్త్రీ: మీ రన్నది పై ఆకర్షణేమో.

వెంక: బాహ్యాకర్షణకీ దీనికీ ఉన్న భేదం నాకు తెల్సు .... మా లలితముఖంలో నేను చూసేది కేవలం బాహ్యాకర్షణ - కాని నీ ముఖం...నీకళ్లు...నాగుండెల్లోకి తొంగి చూస్తాయి.

స్త్రీ: మీరు పొరపాటు...

వెంక: ఎప్పుడూ కాదు. (మౌనం) కమలా...

స్త్రీ: ఊఁ....

వెంక: ఒకమాట చెప్తాను వింటావా?

స్త్రీ: చెప్పండి.

వెంక: నేను నీలో పొందిన అనుభూతి నీకు నాలో కానరాకపోవచ్చు.

స్త్రీ: (మౌనం)

వెంక: కాని నీముఖం ఎప్పుడూ సంతోషంగా నవ్వుతూ ఉండడానికి, నా జీవితం అల్లా పాటుపడాలని ఉంది ... దానికోసం ఏమన్నా చెయ్యగలను.

స్త్రీ: ఊరక నే ఆవేశపడకండి.

వెంక: నిజంగా అంటున్నాను. మద్రాసులో మా స్నేహితుల ఇంట నువ్వుండాలి.

స్త్రీ: ఉండకపోతే ఏమన్నా నష్టముందా?

వెంక: తెలిసే నా మనస్సుని కష్టపెట్టాలా?

స్త్రీ: మీ మనస్సు కష్టపడాలని అనలేదు.

వెంక: మా మేనమామగారింట రెండు రోజులుండి అక్కడికి వొస్తాను.

స్త్రీ: (ఆశ్చర్యంగా) ఇప్పుడంటాను... మీకు నిజంగా పిచ్చెత్తింది.


వెంక: రైలెక్కిందిగా నీ ముఖం చూస్తున్నాను. ప్రతి నిముషం అది నా మనస్సుని దగ్గర దగ్గరగా లాక్కుంటోంది. నీకోసం నే నేమైనా చేస్తాను.

స్త్రీ: ఏదో త్యాగం చేద్దామని చూస్తున్నారులా ఉంది. అందులో మీ కెంతయినా ఆనందముంది.

వెంక: నా మనస్సు నొప్పించడం నీకు సంతోషంగా ఉందా?

స్త్రీ: ఒక ప్రశ్న వేస్తాను. సూటిగా జవాబు చెప్పండి. మీరు మద్రాసు వచ్చాక ఏం చేస్తారు?

వెంక: ఇంకా అర్థం కాలేదా?



# ★ ఆఖరి తప్పు ★

స్త్రీ: ఎందుక్కాలేదు. కాని ... చూడండీ. చదువు పోతుందని మీరు మీ మామగారింటికి వెళ్ళేందుకు జంకేరు. మీ చదువు పోవడం అలా ఉండగా...

వెంక: చదువు సంగతి ఫరవాలేదు.

స్త్రీ: అదలా ఉండగా మనం ఇద్దరం పెళ్ళి చేసుకోడం అసలు అవదు.

వెంక: ఎందుక్కాదు?

స్త్రీ: మీ కప్పుడే సంబంధం నిశ్చయమయింది.

వెంక: నా కిష్టం ఉండొద్దూ?

స్త్రీ: మీరు బ్రాహ్మణులు. నేను కాను.

వెంక: ఓస్. దానికేం ఫరవాలేదు. నా ముఖం చూడు. అక్కడెక్కడున్నా నా జాతి, మతం, పేరు ఇవేవన్నా ఉన్నాయా?

స్త్రీ: మీ తల్లిదండ్రులు ఒప్పుకోరు.

వెంక: ఒప్పించే పూచీ నాది.

స్త్రీ: మీ జాతి కానిదాన్ని, నన్నెలా..

వెంక: నువ్వు నా జాతే అంటే కాదనడానికి ఎవరన్నా ఉన్నారా?

స్త్రీ: అబద్ధమా.

వెంక: అబద్ధం కాదు. జాతి అన్నది పిచ్చి కదూ. మనని మనం మోసం చేసుకోడం. ఇప్పుడు నువ్వు బ్రాహ్మణ పిల్లవి అంటే ఏం నష్టముంది?

స్త్రీ: నాకు మనస్సాక్ష్యమంటూ ఉంది. అది నిజంగా ద్రోహం.

వెంక: మూడింట ఎవ్వరూ నామాట కాదనరు. చదువు పోదు. ఒక కొత్త జీవితం ఆరంభించవచ్చు మనం.

స్త్రీ: నా మనస్సుని నేనెలా మోసం చేసుకోడం.

వెంక: ఇందులో మోసానికేముంది. (ఊరుకొని) నేనంటే నీ కిష్టం లేదా? (రైలు వేగం తగ్గుతుంది)

స్త్రీ: ఇప్పుడు చెపుతున్నాను. నా మనస్సుని మీనించి విడిపించుకునేందుకే ఇంత సేపయి ప్రయత్నం చేస్తున్నాను.

వెంక: నిజమా కమలా? ఎంత అదృష్టం. పక్కస్టేషను వరకూ వస్తాను. ఈమధ్యని ఉత్తరం రాసి ఇస్తాను. మద్రాసులో వాళ్ల బసలో ఉండు. ఎల్లుండి నేనొస్తాను.

స్త్రీ: మీ మనస్సు నొప్పించడం నా కిష్టం లేదు. నన్ను మరిచిపోండి. నన్ను క్షమించండి.

వెంక: (విస్తుపోయి) ఆఁ...

స్త్రీ: మిమ్మల్ని మాత్రం నేను మరచిపోలేను. కాని ... నేను మీకు తగను ... నన్ను మరి ఒత్తిడి చెయ్యకండి.

వెంక: ఇవేం మాటలు కమలా. ఎందుకు తగవు? ఆమాటకొస్తే నేనే...

స్త్రీ: ఆమాట అనకండి - మీది చాలా మంచి మనస్సు—

వెంక: (బాధగా) నీకు మరింకేం అభ్యంతరం వుంది?

స్త్రీ: ఎందుకో నా కనిపిస్తోంది - నేను మీకు తగను... నామాట వినరూ? మీ రిప్పుడు ఉత్తరం ఇచ్చినా నే నక్కడికి వెళ్లను...నన్ను మీరు కలుసుకోలేరు.

వెంక: (ఊరుకొని) నా మనస్సు నొప్పించడం ఇష్టంలేక అన్నావన్న మాట—నీకు నిజంగా ఇష్టం లేదు ఇదంతా - ఏం? (మౌనం.... రైలాగుతుంది) ఏం కమలా?

స్త్రీ: ఔను.

వెంక: (నిట్టూర్చి) సరే - నే వెళ్తున్నాను - కాని నిన్ను నా మనస్సులో ఉంచుకొని మరీ పోతున్నా - నువు ఎప్పుడూ అందులోంచి తప్పించుకోలేవు - (వెంకట్రావు రైలు దిగిపోతాడు రైలు కూత వేస్తుంది.)

వెంక: (ప్లాట్ ఫారంమీంచి) కమలా, ఇంత తెగింపు దేనికి... (రైలు బయలుదేరుతుంది. స్త్రీ కంట నీరు పెట్టుకుంటుంది. ఇంతలో టి. సి. వస్తాడు).

టి. సి: టికెట్ ప్లీజ్...అరే - అలా ఏడుస్తున్నారెందుకూ?

స్త్రీ: (పొంగివస్తున్న దుఃఖంతో) ఇప్పుడిప్పుడు చూసుకున్నాను. నా పర్సు పోయింది.

టి. సి: పర్సా...

స్త్రీ: ఔను. అందులో నా టిక్కట్టు కూడా ఉండిపోయింది. ఏం చెయ్యడం ఎలా ఇంక. (వెక్కి వెక్కి ఏడుస్తుంది).

టి. సి: గాభరా పడకండి - మనస్సు స్థిమితం చేసుకోండి...ఇలాంటివి సాధారణంగా జరుగుతూ ఉంటాయి—

స్త్రీ: ఇంక ఎలా...ఏం చెయ్యడం నే నింక.

టి. సి: ఎంతసేపయి మీరు చూసుకున్నారు?

స్త్రీ: మీరు వచ్చేముందే -

టి. సి: వెంటనే దిగి రైల్వే పోలీసుకి రిపోర్టివ్వలేదూ?

స్త్రీ: నాకేమీ తెలిసింది కాదు. ఏమీ పాలుపోలేదు ... ఇదివరకెప్పుడూ ఇలా పర్సు పోలేదు.

టి. సి: మీరు ఒంటిగా ప్రయాణం చేస్తున్నట్టుంది?

స్త్రీ: ఔను.


టి. సి: ఎంతదూరంనించి వస్తున్నారు?

స్త్రీ: బెజవాడనించి.

టి. సి: అయితే ఈ వంద మైళ్ళలోనూ పోయి ఉండాలి. అసలు పర్సు మీ రెక్కడుంచేరు?

స్త్రీ: నా జాకెట్టు జేబులో ఉంచుకున్నాను ... ఓసారి తీసి, టిక్కెట్టుందో లేదో అని చూసుకొని, చేతిరుమాల్లో చుట్టి పెట్టి చేత్తో పట్టుకున్నాను ... జాగర్త కోసం...

టి. సి: విచిత్రంగా ఉందే! చేత్తో పట్టుకున్న పర్సు ఎలా పోయింది...పర్సెక్కడే ఉంచి ఎటన్నా వెళ్లారా?

చర్మపు బాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, పొంటిములు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారిదార్లు

ది సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మదుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి.



స్త్రీ: అలా ఎందుకు చేస్తాను - అది చేతో పట్టుకొనే యీ కిటికీమీద చెయ్యి ఉంచి, తల చేతిమీద పెట్టి పడుకున్నాను... ఈ స్టేషన్లో రైలు ఆగేసరికి తెలివొచ్చింది... పర్సు లేదు.

టి. సి: కిటికీమీద చెయ్యివేసి పడుకున్నారు కదూ! ఆ చేతిలో పర్సుందా?

స్త్రీ: ఉంది.

టి. సి: అయితే ఇంకేం, నిద్రలో అది జారిపోయి ఉండాలి.

స్త్రీ: అలా జారిపోయి ఉండదు - మధ్య మధ్యని తెలివొచ్చి చూసుకుంటే పర్సు ఉండేది. కాని కిందటి స్టేషన్లో ఎవరో నా చేతిని తగిలినట్టయి తెలివొచ్చింది. చూసుకుంటే పర్సు లేదు.

టి. సి: అయితే ఇంకేం మరి. ఎవడో మీ చేతిలో అది చూసి టక్కున లాగేసేడు అందులోనూ రూపాయలుకూడా మెరిసేవేమో, దీపాల కాంతిలో స్పష్టంగా కనిపించి ఉంటుంది.

స్త్రీ: (బేజారుగా) నేనింక ఏం చెయ్యడం ఇప్పుడు. మద్రాసు ఎలా వెళ్ళడం. వెళ్ళాక అక్కడింక ఎలా.

టి. సి: మద్రాసు వెళ్తున్నారా మీరు?

స్త్రీ: ఔను.

టి. సి: పర్సులో ఎంత సొమ్ముందేమిటి?

స్త్రీ: నూరుపై చిల్లర.

టి. సి: అంత డబ్బు అందులోనే ఉంచేసేరా?

స్త్రీ: ఒక్క కానీకూడా పైన లేదు.

టి. సి: చేతో పట్టుకోడం మీదే పొరపాటయింది. జేబులోనే ఉంచుకోవల్సింది.

స్త్రీ: చేతో పట్టుకుంటేనే మంచిదేమో అనిపించి అలా చేసేను - ఎలా ఇంక.

టి. సి: వచ్చే స్టేషన్లో పోలీసుకి రిపోర్టిస్తాను. మీ టిక్కట్టు నంబరు తెలుసుకుంటాను - పోనిండి. ఫరవా లేదు. మద్రాసు చేరుకొనేందుకు మీకేం బాధలేదు. నేను చూసుకుంటాను. అక్కడ స్టేషన్లో మళ్లీ వస్తానండి.

[టి. సి. రైలు నడుస్తుండగానే తలుపు తెరిచి పక్క పెట్టెలోకి కమ్మీల ఆధారంతో వెళ్ళిపోతాడు.]

[రైలు వేగంగా పరుగెత్తుతూ వుంటుంది. ప్రక్క అరలో పై బెర్తుమీద ఎవరో కదలినట్లవుతుంది. అంతలో అక్కడినుంచి ఎవరో పలకరిస్తారు.]

గొంతు: అబ్బ. ఎంత చలిగా ఉంది.

స్త్రీ: (ఉలికిపడి బెదురుగా) ఆ....

గొంతు: సంక్రాంతి కాదుకాని పెట్టెలో అలికిడి లేకుండా పోయింది! ఏం నరసూ?

స్త్రీ: (ఆశ్చర్యంగా) ఇన్స్పెక్టర్. (సంబాళించుకొని) ఎవర్ని మీరు పలకరిస్తున్నారు?

ఇన్: నిన్నే నరసూ...

స్త్రీ: మీ రెవరో పొరపాటుపడ్డారు. మీరనుకుంటున్న మనిషెవరో... నేను కాను.

ఇన్: పొరపాటే అయ్యిందనుకో - కాని నీ నుదుట మచ్చవున్న ఆ మచ్చ ఎలా మరిచిపోమంటావ్?

స్త్రీ: కొంచం మర్యాదగా మాట్లాడండి- మీరు తప్పకుండా పొరపాటే పడుతున్నారు. మనిషిని పోలిన మనిషి ఉండొచ్చు.

ఇన్: బెజవాడనించీ వింటూ వస్తున్నాను నీ గొంతు పోల్చుకోలేనంటావా?

స్త్రీ: (ఆశ్చర్యంగా) బెజవాడనించీ మీరీ పెట్టెలో ఉన్నారా?

ఇన్: ఆశ్చర్యం వేస్తోంది కదూ? ఈ ప్రక్క సొరుగులో పడుకున్నాను. తెల్సుకోలేకపోతే నీది పొరపాటు.

స్త్రీ: తెల్సుకోనంతమాత్రాన నష్టమేముంది? మీ రేదో పొరపాటుపడి...

ఇన్: ఇదుగో నరసూ - మూడు సంవత్సరాల్లో నీ ముఖం గుర్తుపట్టలేనంతగా మరిచిపోతాననుకున్నావా?

స్త్రీ: మరిచిపోవడం అన్న ప్రశ్న ఇప్పుడెలా వచ్చింది? మీ రెవరినో చూసి...

ఇన్: సుబ్రాడిని ఆడించినట్టు నన్నలా ఆడించగలవ్? ఊరకనే ప్రొహిబిషన్ మీద వెళ్ళలేదు మద్రాసు -

స్త్రీ: మీరు పైగా నన్ను అవమాన పరుస్తున్నారు.

ఇన్: అదికాదా... నరసూ, దారిలో - ఒక్క నిముషంలో నేను ఋజువు చేసేగలను -

స్త్రీ: ఏమి ఋజువు చేస్తారు? మీరు పొరపాటు తెల్సుకోకుండా ఒక ఆడదాన్ని అవమానం చేస్తున్నారు.

ఇన్: నేనే పొరపాటుపడితే, దాని ఫలితాలు నే ననుభవించడానికి తయారుగా ఉన్నాను.

స్త్రీ: మీ రనేదేమిటి ఇంతకీ?

ఇన్: ఇంకా బొంకుతావా? నీ గుండె నిబ్బరం మెచ్చుకోవచ్చు. సరే - మొదటిది, నువ్వు టిక్కట్టు లేకుండా ప్రయాణంచేస్తున్నావ్.

స్త్రీ: టిక్కట్టు లేకుండానా. నా టిక్కట్టు పోయింది.

ఇన్: అది తరవాత తేల్తుంది. టిక్కట్టు అడగడానికొచ్చిన టి. సి. ని మోసం చేసేవ్, పర్సు పోయిందని.

స్త్రీ: నా పర్సు పోవటం అబద్ధమంటున్నారా?

ఇన్: అది తరవాత తేల్తుంది... అతనిచేత ఫాల్సు కంప్లెంటు పోలీసులకి చేయించేవ్. నీ జాకెట్టు జేబులోంచి ఆ డబ్బు తీయించగలను.

స్త్రీ: ఇన్స్పెక్టర్ ...

ఇన్: ఇలాంటివాటిలో పండిపోయేవు. ఇంక - కల్లబొల్లికథ కల్పించి ఒక తగు మనిషిని మోసంచేసి డబ్బు తీసుకున్నావ్. ఆ మనిషి నాకు తెల్సు - అతన్ని సాక్ష్యం తేగలను .... ఆ సుబ్రాడి మనస్సు లాగే అమాయకుణ్ణి నీ వలలో వేసుకుందామనుకున్నావ్ - రైల్లోకూడా నీ వృత్తి నడిపిద్దామనుకున్నావ్......... ఏం అలా తెల్లబోతావ్...పోనీ మూడేళ్ళ కింద బ్రోతల్ చట్టానికి విరుద్ధంగా వెళ్ళి కొన్నాళ్ళు శిక్ష పొందేవ్. అదీ మరిచిపోయేవా? ఏం నరసూ. అవేమిటి, ముఖం అలా అయిపోయింది...

[ఆమె తటాలున అతని కాళ్ళమీద పడుతుంది.]

ఇన్: (ఇంకా గంభీరంగానే) ఎందుకలా పడిపోయేవ్ .... నా కాళ్ళెందుకలా పెనవేసుకుంటావ్? లే లే.


ప్రఖ్యాతమైన సంజీవరాయ ... వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ కస్తూరి మాత్రలు...రు 1-8-0
కర్జక్ గోరోజన మాత్రలు... 0-8-0
బాలక్స్ ... మాత్రలు... 0-6-0
మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కెమికల్స్, ... విజయవాడ






లల్లూరాం అండ్ కో
(స్థాపితము 1928.)
ఎన్నో సంవత్సరాలుగా మన్నికకు, నాణ్యతకు,
సరసమైన ధరలకు ప్రసిద్ధి చెందిన
* ఇనుప పెట్టెలు * ఉక్కు బీరువాలు
* క్యాష్ బాక్సులు
లల్లూరాం అండ్ కో
వెలగలేటివారి వీధి, :: విజయవాడ - 1.
"కాంతి టాకీసు - మూడవ వీధి ఎదురుగా."

# ★ ఆఖరి తప్పు ★

స్త్రీ: (పిచ్చిదానిలా) లేవను. నేను ఇంక లేవలేను. నన్ను రక్షిస్తానని మీరు లేవనీసేదాకా లేవను. మీ పాదాలముందు తల కొట్టుకుంటాను. ఈసారికి నన్ను క్షమించండి.

ఇన్: సర్లే, లే లే.. తప్పు చేసినా నీలాంటి మనిషిని - నా కాళ్ళందుకు పట్టుకుంటావ్...లే ..

స్త్రీ: నన్ను ఈసారికి క్షమిస్తాననండి. యీ జన్మకిదే ఆఖరి తప్పు ఇన్స్పెక్టరుగారూ...ఇది నేను ఇష్టముండి చేసింది కాదు...మరింక నేనే తప్పూ చెయ్యలేను లేవనిస్తేనే కదండి. ఒద్దు ..క్షమించేనన్న వరకూ ఇలానే ఉంటాను...

ఇన్: లే నరుసూ...హాలోస్పై ... అదీ, అలా...కళ్లు తుడుచుకో.

స్త్రీ: (వెక్కి వెక్కి ఏడుస్తూ) నన్ను విడిచిపెట్టండీసారికి...ఇకే ఆఖరుసారి .. నాకు శిక్షననుభవించడానికి అభ్యంతరం లేదు...కాని...

ఇన్: మనస్సు స్థిమితపరుచుకో కొంచం.

స్త్రీ: నే నెప్పుడు అనుకోలేదు అంతా అలా జరిగింది

ఇన్: తొందరలేదు. మాట్లాడుదువు గాని...మనస్సు కుదుటపరచుకో. వింతని పిస్తోంది. మూడేళ్ళకింద నేను నీమీద కేసు పెట్టేను. బెజవాడలో ఉన్నప్పుడు... మళ్లా ఇవాళ నాకే నువు దొరికేవు

స్త్రీ: ఈ సారికి ... (దుఃఖంతో నోట మాటరాదు)

ఇన్: నిన్ను చూస్తే నాకు జాలివేస్తుంది ఇలాంటి బ్రతుకు ఏమిటి నీకుంది ఇందులో సుఖం నువ్వు అప్పటితో మారిఉంటావను కున్నాను. కాని, నీలో ఏమార్పూ లేదు. బ్రతుకులో ఇంతకన్న విచారకరమైన స్థితి ఇంకేముంది

స్త్రీ: (తేరుకొని) మీరు నన్ను సరైన తోవలో పెట్టాలనుకున్నారు - కాని, శిక్ష వేసి మనుష్యులని మార్చగలరా? కాని, ఇవాళ నాలో...

ఇన్: ఇంక సరిగా ఉంటాననంటావ్... ఏం? కాని నాకు నమ్మకంలేదు. ఆనాడూ అలానే అన్నావ్...

స్త్రీ: ఇవాళ నాలో నిజమైన మార్పు జరిగింది. మీకు దొరికిపోవడంవల్ల కాదు మీరు నన్నిప్పుడు పట్టుకున్నారు ... కాని నాలో ఇప్పుడు పాత నరుసు లేదు ... పోయింది ... తప్పులేనిదాన్ని మీరు పట్టుకున్నారు....

ఇన్. అంటే??

స్త్రీ: నాకివాళ ఒక గొప్ప అనుభవం కలిగింది.. మనుష్యుడి మనస్సులోని మంచి నన్ను మార్చేసింది ... నాకీ బతుకుమీద విరక్తి పుడుతోంది రోత పుడుతోంది...

ఇన్: ఇంతపరివర్తన నీలో కలిగినప్పుడు, టిక్కట్టు పోయిందన్నావ్, ఉన్న డబ్బు కట్టలేకపోయేవ్? పోనీ మొదటికొస్తే, అసలు మద్రాసు బయల్దేరడంలో నీ వుద్దేశం నాకు తెల్సు - బెజవాడ పాతబడిపోయింది. పోనీ టిక్కట్టు లేకుండా ఎక్కవదానివి పాపం వాళ్లనెందుకిలా మోసం చెయ్యడం?

స్త్రీ. మీ మనస్సుకి నేనొక యంత్రంలాగ, మరలాగ కనుపిస్తున్నాను ... ఆ విధంగా మీరు నన్ను చూస్తున్నప్పుడు నేనేంచెప్తే మీరు బోధపరుచుకుంటారు?

ఇన్. (చిరునవ్వుతో) నువు చెప్పబోయేదేదీ నాకర్థం కాదంటావ్? నిజమేలే అబద్ధాలు మనం అసలు పట్టించుకోం.

స్త్రీ: నేను చెప్పబోయేది అబద్ధం కాదు .. నాకిప్పుడా అవసరంలేదు. ఈ బ్రతుకులో నాకొక్కటే బంధం ఉండిపోయింది ఆ ఒక్క బంధాన్ని వదిలించుకోనేందుకే ఈ ప్రయాణం.. సింహాద్రి...

ఇన్: సింహాద్రా.. సిం.. హా. ద్రి... ఔనౌను. నీకు ..

స్త్రీ: ఔను. నన్నీస్థితికి తెచ్చినవాడే...

ఇన్: మీ ఇద్దరికీ పెళ్లయింది కదూ?

స్త్రీ: అయినట్టే. కాని మీ చట్టం ఒప్పుకోదు.

ఇన్: నిన్ను పట్టుకొని .. నీకు శిక్ష వెయ్యడం అయిపోయాక జామీనుంటానని వచ్చేడే .. ఉత్త దొంగవెధవ ... వాడిని ఒకటి రెండుసార్లు పట్టుకున్నానుకూడాను.

స్త్రీ: అక్కడికే నేను వెళ్ళడం...

ఇన్. వాడు మద్రాస్‌లో ఉన్నాడా? దొంగ వెధవ. వాడీసారి దొరికితే ..

స్త్రీ: మరి మీ రతన్ని పట్టుకోలేరు.

ఇన్: ఏం...? నాకే దొరకడంటావా?

స్త్రీ: మనుష్యుల కెవ్వరికీ దొరకడు.

ఇన్: అంటే?

స్త్రీ: మరి బతకడు నిన్న ఉత్తరం వచ్చింది అతని స్నేహితుడెవరో రాసేరు .. వెంటనే రమ్మని.. హాస్పిటల్‌లో ఉన్నాడు.. (ఏడుస్తుంది)

ఇన్: ఏమయింది వాడికి?

స్త్రీ: గుండెజబ్బు ..మరి బతకడుట

ఇన్: గుండెజబ్బా మూడేళ్లకిందట దుక్కలా ఉండేవాడే?

స్త్రీ: తాగుడు గుండెకి దెబ్బ తినిపించింది ఇవి ఆఖరిరోజులు. అతన్ని .. ఒక్కసారి చూసి...

ఇన్. వాడిమీదింకా మమకారం నీకు పోలేదంటే నాకాశ్చర్యంగా ఉంది. నిన్ను లేవదీసుకొచ్చి, తిండిలేకుండా చేసి, ఈ స్థితిలోకి దించేడు వాడిని నువ్వెందుకు చూడాలి?

స్త్రీ: ఇది ఆఖరి చూపు ... మరింక చూడను.. చూడాలన్నా చూడలేను. సింహాద్రి పోతున్నాడు (ఏడుపు)

ఇన్: మీ ఆడవాళ్లు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తూ ఉంటారు ఇన్నేళ్లయి చూస్తున్నాను ఏదో అగమ్యగోచరంగా ఉండడమే తప్ప మీ మనస్సు అంతూ పొంతూ తెలీలేదు

స్త్రీ: నా కెంత అసహ్యం, ద్వేషం అతనిమీదున్నా ఒక్కసారి చూడాలని ఉంది...ఆఖరుసారిగా ఆ కోరిక చంపుకోలేను.. (ఊరుకొని) చాలా అప్పులు చేసేడుట వాటిని నిలయినంతమట్టుకు తీర్చాలి. దానికి డబ్బు .. ఒకవేళ అనుకున్నంతా అయితే .దానికి డబ్బు ఉండాలి

ఇన్: అయితే డబ్బుకోసం ఆ కథ కల్పించేవా ..

స్త్రీ: కాదు నా నిజమైన స్థితి ఎలా చెప్పుకోడం? నేను ఫలానా అని ఎలా చాటుకోడం. (మౌనం) ఏదో ఇంకోలా చెప్పుకోవాలి నాకు సానుభూతి కావాలనిపించింది ఎన్నో ఏళ్లయింది ఒక్కరూ, ఒక్కనాడూ జాలి, సానుభూతి చూపినవారు లేరు. అంగుకలా చెప్పేను అనుకోకుండా ఆయన డబ్బిచ్చారు అతని దయ నాలో ఎంత మార్పు తెచ్చింది ఆ అబ్బాయి చంటిపిల్లాడిదిలాంటి మనస్సు. పాతబతుకులో మరి అడుగు పెట్టను ప్రాణం పోయినా.

ఇన్. నిశ్చయాన్ని ఆచరణలో పెట్టడం కష్టం

స్త్రీ: నేనొక పని చేదామని మనస్సులో నిశ్చయించుకున్నాక ఎప్పుడూ మానీలేదు. ఇప్పటివరకూ

ఇన్: కాని ఇప్పుడో, నువ్వు సింహా


## రవి టాయిలెట్స్

అందముకు,
వర్చస్సుకు




సోల్ ఏజంట్లు:—
ది న్యూస్టార్ & కో., మద్రాసు 21.

ద్రిని చూద్దాం అనుకుంటున్నావ్...అది ఎలా జరుగుతుంది ..

స్త్రీ: (బెదురుగా) నన్నీసారికి క్షమించరా ఇన్‌స్పెక్టరుగారూ.

ఇన్. నరుమూ నీ కష్టాలకి నాకు పూర్తి సానుభూతి ఉంది. నేనూ విచారిస్తున్నాను నీ స్థితిచూసి. కాని నా బాధ్యత నేను నెరవేర్చవల్సుంటుంది నీకు కష్టం కలగొచ్చు ..నువ్వు సింహాద్రిని కలుసుకోలేవేమో.

స్త్రీ: (వెర్రిదాన్లా) కల్సుకోలేనూ .

ఇన్ ఔను నీమీద చర్య తీసుకోవాల్సుంటుంది నేను అరెస్ట్. మళ్ళా కోర్టుమీద పడబోకు.. ఒద్దు లే...

స్త్రీ వదల్ను. ఇక్కడే తలకొట్టుకు చచ్చిపోతాను సింహాద్రిని కల్సుకోలేకపోతే నే నింక బతకను

ఇన్ లే కూర్చో అలా కిందపడి ఏడుస్తే మాత్రం నేను నిన్ను ఇందులోంచి తప్పించగలనా? లే ఇంకోలా ఏదన్నా సాయం చేస్తాను.

స్త్రీ: ఏం చేస్తారు?

ఇన్. నీ తరఫున వాడి అప్పులు తీర్చిం చేస్తాను వీలయినంత మటుకు.. ఆ డబ్బు నాకియ్యి అదంతా నేను చూసుకుంటాను... సరా?

స్త్రీ. నేను చూస్తాం .

ఇన్ అదలా పోతుంది (ఆలోచించి) నీ కెవరన్నా జామీనుంటే వెళ్ళగలవ్..

స్త్రీ. జామీనా, ఇన్స్పెక్టర్ గారూ, మీ కింకా దయరాలేదూ?

ఇన్ లాభంలేదు నువ్వెంత ప్రాధేయపడ్డా, నాకు జాలికలగడం తప్ప నేను మాత్రం ఏం చెయ్యగలను నా పనిలో మాత్రం నేను పెడదారి పట్టలేను. నీకు తెలిసే నన్నెందుకు కదుపుతావ్? (మౌనం).

స్త్రీ. మీ మేలు ఎప్పుడూ మరిచిపోలేను మీ రుండరూ. ఆపాటి సాయం.

ఇన్. నేనా అది లాభంలేదు నిన్ను నేను పట్టుకుంటూ, నేనేలా ఉండగలను జామీను పోనీ మీ స్నేహితుణ్ణి ఆ టిక్కెట్ కలక్టర్ నే ఉండమను

స్త్రీ: (భయంగా) ఏమయినా కానీండి . కాని అతనికి మాత్రం తెలీనివ్వకండి సూర్యారుపేటలో ఆయ నొస్తారు నా స్థితి ఆయనకి తెలీనివ్వకండి.

ఇన్. అదేలా? ... అతనొక సాక్షికింద ఒస్తారు . నీకథకి ..

స్త్రీ. దిగులుగా ఆయనకి తెలీకుండా ఉంచేడానికి వీల్లేదా?

ఇన్ ఎలా వీలు ఔతుంది?

స్త్రీ: నేను మిమ్మల్ని దయచూపెట్టమని ఇంకోసారి బతిమాలుకుంటున్నాను .. వయస్సులో చిన్నవారైనా కష్టాలు మీరూ అనుభవించే ఉంటారు ... ఇలాటిస్థితిలో పడ్డప్పుడు ఆ మనిషి మనస్సెలా ఉంటుందో ఊహించుకోగలరు ..

ఇన్ అన్నీ నాకు తెల్సు ... కాని నన్నేం చెయ్యమంటావ్?

స్త్రీ మీకు చెడ్డపేరేమీ రాదు . మీరు నన్ను పట్టుకున్న దెవ్వరూ చూడలేదు... మీ మనస్సుకి ఉండొచ్చు తప్పుచేస్తున్నట్టు . కాని ఇది చాలా చిన్నతప్పు దీనివల్ల మీకు పుణ్యమే ఒస్తుంది. నేను మరి ఆ నరకంలోకి తిరిగి వెళ్లను...నా మనసు విరిగిపోయింది.

ఇన్. తప్పు చిన్నదైనా పెద్దదైనా తప్పే .. లాభంలేదు ... చెప్పేనుకదూ? ఇంకే సాయమన్నా చెయ్యగలనుకాని ఇందులోంచి తప్పించలేను. నేను స్వతంత్రుణ్ణి కాను ప్రభుత్వంతరఫున కర్తవ్యానికి నేను బానిసను. కేవలం మరలాటివాడిని మరకేం చెప్పినా అది వినగలదా? అదేమాట నూటిగా చెప్తున్నాను . నేను కేవలం అసహాయుణ్ణి.

స్త్రీ అంతేనా? మరింకోదారిలేదా?

ఇన్: కేసుపోయినా పోవచ్చు కోర్టులో ... ఎవ్వరూ చెప్పలేరు ... అవకుకాని, ఒకవేళ అదే అయితే నీకు మళ్లా స్వేచ్ఛ.

స్త్రీ ఒకటి రెండురోజుల్లో ఇది అయ్యే పనికాదు ..సింహాద్రి అంతకన్న ఎక్కువ బతకడు ఉత్తరంలో అలా ఉంది. పోనీ ఒక్కసారి చూడనీయండి. చూపించి తిరిగి తీసుకపొండి ..

ఇన్‌ నా మనస్సుకి బాధ కలిగించడం తప్ప మరేమీ లాభంలేదు ..మరింకేదన్నా చెప్పు చేస్తాను ... కాని ఆ విషయంలో నేను మనిషిని కాదనుకో .

స్త్రీ (నిస్పృహతో)నారాత (మౌనం)

ఇన్: ఫ్లాస్కులో కాఫీ ఉంది ... కొంచం తాగుతావా?

స్త్రీ కాఫీ ఆ? మీరిస్తారా

ఇన్: ఏం? అంతలా విస్తుపోతావ్? నేనూ నీలాటిమనిషినే. నాకూ గుండె ఉంది .. చట్టాల్ని జవదాటడం కర్తవ్యాల్ని మరవడం ఇవే నాకు కలలోనన్నా చేతకాని పనులు..

స్త్రీ: (పకపక నవ్వుతుంది)

ఇన్. ఏం?

స్త్రీ మీరు చాలా వింతగా ఉన్నారు

ఇన్ ఏం? నన్ను చూస్తే నవ్వొస్తోందా?

స్త్రీ కాదు ఆశ్చర్యం వేస్తోంది.

ఇన్ కాఫీ కావాలా?

స్త్రీ చాలా సంతోషం. వద్దు.

ఇన్. సిగరెట్లో? నీకలవాటుందికదూ? ఆనాడు .. దార్లో ఆపించి మరీ సిగరెట్టు కొనిపించేవ్ . గుర్తుందా?

స్త్రీ: నాకిప్పు డలవాటు లేదు .. నా మనస్సు విరిగిపోయింది...ఆ అబ్బాయి ఎంత గాఢంగా నన్ను ప్రేమించేడు.

ఇన్: ఏదో ఆత్మీయత కనిపించిందన్నా దుకదూ? వెర్రివాడు. (నవ్వుతాడు)

స్త్రీ మీకు ప్రేమ అంటే తెల్సునా?

ఇన్ బాగా అడిగేవ్. భార్య పోయేక మరి పెళ్ళి చేసుకోలేదు.. ఇంకో ఆడదాన్ని కన్నెత్తి చూడలేదు .

స్త్రీ మీరు నిజంగా మనుష్యులే! ఎలా ఉన్నారిన్నాళ్లూ ఒంటిగా .పోనీ ఎవర్తినన్నా చేరదియ్యలేకపోయేరూ?

ఇన్ మంచి సలహా ఇచ్చేవ్. ఆ బుద్ధే పుడితే పెళ్లే చేసుకుందును ... నాకు విరక్తిలా పుట్టింది, భార్యపోయేక ... అదికాక నువ్వు చెప్పిందేమిటో తెల్సునా? మా ఉద్యోగ ధర్మానికి వ్యతిరేకం.

స్త్రీ అయితే ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపించడానికి పూనుకున్నారన్న మాట

ఇన్‌ నువ్వు ఏదో ఓలా నన్ను నొప్పించాలని చూస్తున్నావ్. నువ్వెన్నన్నా లెఖ్ఖ చెయ్యను. నాధర్మం గట్టిపడిపోయింది.

స్త్రీ మీ దృష్టిలో, ఆత్మీయత అంటే

(48 వ పేజీ చూడండి)




సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమును సంతానమును కలుగజేయును.

అన్ని చోట్లదొరుకును వెల 2/8

కృష్ణా లేబరేటరీ, బెజవాడ

# ప్రాణాలొడ్డిన పందెము

'రేసుకారు' ఉంగా చెప్పడంతో అతను మళ్ళీ ఇలా అన్నాడు.

"అయితే మీరెవరు?"

"హాన్స్ వాన్‌స్టక్" అని జవాబు చెప్పాడు.

"వాన్‌స్టక్!" అతడు ఆశ్చర్యపోయాడు. "ఔను, నే నప్పుడే అనుకున్నాను; ప్రాణానికి ప్రాణం అడ్డు వేసి నిర్ణీత సమయంలోగా గమ్యస్థానం చేరుకోడం మరెవ్వరికి సాధ్యమౌతుంది!" ★

# కాలవాహిని

(11 వ పేజీ తరువాయి)

తాను ఇంట్లోవున్నా చిన్నకోడలును పిలచి రామయ్య డబ్బు ఇచ్చాడు.

పోకరోజున:

పండక్కి బట్టలు ఏమి కొనుక్కురావాలనితే అడిగితే తనకొక చీర, ఆడపిల్లలకు పరికిణీలూ, చొక్కాలూ, మగపిల్లలకు పాంట్లూ, చొక్కాలూ కావాలని తాను చెప్పింది. రామయ్య ఇవన్నీ తోసివేసి చిన్నకోడలుకొక చీర, తనకొక చీర తెచ్చాడు.

సుబ్బమ్మ హృదయం అగ్నిగోళమయింది......

* * *

"వాళ్ళు వేరే వుంటామంటున్నారు."

"................"

"ఉద్యోగం లేకుండా ఇక్కడ తిండం వాళ్ళకు కష్టంగా వున్నది."

"................"

"నా గొడవేగాని పెదవి కదల్చరేం."

"...ఊ...కదిల్చాను."

"ఏమి కదిల్చారూ! నా బొంద"

"పెదవి కదల్చమన్నావుగా."

"కదిల్చి ఏమి తేల్చదలుచుకున్నారు."

"నేను తేల్చేదేమున్నది ఇందులో. నువ్వన్నావుగా."

"అంటే...."

"అంటే యేమున్నది. నువ్వే ఏదో ఒకటి తేల్చు. నా సంగతి ఎందుకులే."

"ఏమి టామాటలు?? మీరు కాకపోతే నేనా యేమిటి వేరేకాపరం పెట్టేది?"

"ఇప్పుడు వేరేకాపరం ఎట్లా పెడతామూ?"

"ఎట్లా పెడతామంటే నాకేమి తెలుస్తుంది? ఇక్కడ ఉండటం వాళ్ళకు ఇష్టం లేదు. ఉద్యోగం లేదు. జబ్బు. పైగా ఈ పిల్ల ఒకర్తె. మీకేం? మీరు ఎక్కడెక్కడో తిరుగుతూంటారు. ఇంట్లో నేనేగా వాళ్ళ నేదన్నీ పడాల్సింది."

"నిన్ను వాళ్ళు మాటలంటున్నారా?"

"అంటే.. అన్నీ వాళ్ళనీ అనటం లేదు. అన్నీ నేనే కల్పిస్తున్నాను."

"నువ్వంటే అందరికీ యిష్టం. నువ్వు అదృష్టవంతురాలివి. నువ్వు ఇంట్లో కాలు పెట్టగానే లక్ష్మి ప్రసన్నమయింది."

"ఇప్పుడదంతా యెందుకూ? మనం వేరే ఇల్లు చూచుకోవాలి."

"చూచుకుందాం. తొందరపడితేఎట్లాగ?"

* * *

చిన్నకొడుకు వేరేకాపురం పెట్టాడు. మళ్ళీ ఉద్యోగం సంపాదించుకున్నాడు. డాక్టరుదగ్గరికి వెళ్ళి మందుపుచ్చుకున్నాడు.

గుమాస్తా రామయ్యగారికి ఇప్పుడు మూడవ కోడలు అదృష్టవంతురాలుగా కనిపిస్తున్నది. మూడవకోడలు ఇంట్లోవుండి అందరికీ చాకిరీ చేస్తుంది. డబ్బు ఇబ్బంది వచ్చినప్పుడు మాట్లాడదు. ఉపవాసాలుంటుంది. కట్టుకునేందుకు చీర కూడా కావాలని అడగదు.

మూడవకోడలు కారణంగా మూడో కొడుకు కూడా అదృష్టవంతుడయినాడు. అదృష్టవంతుడైనా నెలనెలా వచ్చే నూట యాభై రూపాయల జీతంలో పాతికో ముప్పయ్యో సొంతఖర్చులకు ఉంచుకొని మిగతా జీతమంతా రామయ్యగారికి ఇస్తున్నాడు.

విచిత్రమేమిటంటే ఎంత డబ్బు వస్తున్నా అప్పుమాత్రం అప్పుగానే ఉండిపోయింది. వడ్డీకూడా జమపడలేదు.

అదృష్టాలు మాత్రం మారుతున్నవి. పెద్దకొడుకు శాస్త్రి ఇల్లు కట్టించాడు. కాస్తో కూస్తో డబ్బుకూడా నిలవ వున్నదని వినికిడి. అదృష్టహీనురాలు, రోగిష్టి అయిన పెద్దకోడలు ఇంకా బతికేవున్నది. పిల్లలకుగాని, శుభకార్యాలకు గాని వాళ్ళు యిష్టమైతే వస్తారు లేకపోతే లేదు. వచ్చినా ఇతర చుట్టాలమాదిరిగానే వ్యవహరిస్తారు కాని ఈ యింటితో తమకు సన్నిహిత సంబంధం వున్నట్లు కనిపించరు.

అదృష్టవంతురాలయిన చిన్నకోడలుకు కూడా రాజాశ్రయం పట్టుకున్నది ఇప్పుడు. తాను ఇక ఎంతోకాలం గుమాస్తాగిరిలో వుండడు.

రేపో మాపో విరమించుకొని పింఛను రాళ్ళతో కాలక్షేపం చెయ్యాలి. ఎకరం తరువాత ఎకరం చొప్పున ఆరెకరాల మాగాణి అమ్మివేసినప్పటి ఉత్సాహం కాని, కార్యకరామతులు చేసి చిన్నవాళ్ళతోపాటు తామూ పొందగలిగిన ఆనందం కాని ఈనాడు గుమాస్తా రామయ్యదంపతులకు కలగడం లేదు.

అదృష్టవంతులెవరో? అదృష్టహీనులెవరో ఆ దంపతులకు అంతు చిక్కడం లేదు. ఆడపిల్లలు అత్తవారిళ్ళకు వెళ్లారన్నమాటే గాని ఆరు నెలలకొకరు చొప్పున ఎవరో ఒకరు నిరవసంగా ఇంట్లో ఉంటూనే ఉంటారు. వాళ్ళకూ, వాళ్ళపిల్లలకూ పురుడుతో సహా అవసరాలన్నీ సమకూర్చాలి. మూడవ కొడుకుకూడా నెమ్మదిగా వేరె వెళ్ళాడు. చివరివాళ్ళు ఇద్దరూ ఇంట్లోనే వుంటున్నారు. వాళ్ళ ఇద్దరికీకూడా ఆయన ఉద్యోగాలు ఇప్పించాడు పెళ్ళిళ్ళు చేశాడు. ఇన్ని చేసినా, ఇంకా చేయవలసినవేవో ఒకటి ఎప్పటికి ఎదురు కనిపిస్తున్నవి. ఇంట్లో కట్టెలైనా తిరిగి వేయవలసినవి అనేకం వుంటున్నవి. విశ్రాంతి అవసరమైన రోజులలో విశ్రాంతి అనేది లేకపోగా శ్రమ యెక్కువయింది. ఆ వేదన పడవలసి వస్తున్నది. పుట్టిన సంతానంలో ఒక్కరు కూడా ఉపయోగపడటం లేదని కోపపడవలసి వస్తున్నది అయినా బ్రతక్క తప్పదు కనుక బ్రతుకుతున్న తనకు అదృష్టవంతులెవరో, అదృష్టహీనులెవరో నిర్ణయించే యోగ్యత లేదని గుమాస్తా రామయ్యగారు సమాధాన పడ్డారు. ఆయన భార్యకు ఈ విషయం తెలిసిరావడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో?— ★

# ఆఖరి తప్పు

(27 వ పేజీ తరువాయి)

చెప్పించబోయేక మరి పెళ్ళి చేసుకోకపోవడమే నన్నమాట.

ఇన్: కావచ్చునా?

స్త్రీ: ఆ అబ్బాయి వాళ్ళ నాయనకూతుర్ని పెళ్ళి చేసుకోండి... నామీద అతనికున్న ప్రేమ పోతుందంటారా?

ఇన్: న్యాయంగా కొంత కాలానికి పోతుంది.

స్త్రీ: ఈ విషయంలో మీకన్న నాకెక్కువ తెలుసు. నేను చాలామంది మనుష్యుల్ని చూసేను. అందరిమీదా నాకు ద్వేషముండేది... కాని, యీ మనిషి నా మనస్సులో హత్తుకపోయేను...

ఇన్: మీరు అతడిమీద మోజేమో..."

స్త్రీ: అది కాదు. ఆ సుఖం, అతని మనస్సు... నాలో పరివర్తన తెచ్చాయి. పాతబతుకు తలుచుకుంటే, భయంతో ఒళ్ళు వణికిపోతుంది. తిండిలేక ప్రాణం పోయినా సరే ఇంక వెనక్కి వెళ్ళలేను...

ఇన్: ఆ కుర్రాడిమీద నీకు మనసుపోతే, సింహాద్రిమీద నీకెందుకింకా ఇది.

స్త్రీ: మీరనే మోజు, మమకారం నాకు సింహాద్రిమీద ఉన్నాయి.. ఈ అబ్బాయితో నాకేదో పవిత్రమైన వస్తువు దొరికింది... సింహాద్రి నా మనిషి ... నాకెంత

ఇష్టం లేకపోయినా ఆఖరుసారి చూడకుండా ఉండలేను.

ఇన్: నా జీవం అస్తంకావు...కాని ఒకందుకు సంతోషంగా ఉంది... నీలో మార్పు కలిగిందంటున్నావు...అందుకు... (మౌనం) చూడూ...గౌరవంగా బతుకు గడపడానికెన్నో దారులున్నాయి..నువ్వు అవలంబించిన విధానం ధర్మవిరుద్ధం...ఒక సంగతి ఆలోచించు...నీవల్ల ఎంతమంది... నీతి నియమాల్ని తప్పి...ఆత్మవిశ్వాసం... మనోబలం పోగొట్టుకొని అట్టడుక్కి పోతున్నారో నీకు నేను చెప్పనక్కర్లేదు.

స్త్రీ: ఇప్పుడు మీ మాటలు నిజమే నేమో అనిపిస్తున్నాయి వింటూ ఉంటే... మూడేళ్ళ క్రింద నా తప్పులకి ఆ శిక్ష చాల దేమో అనిపిస్తోంది...

ఇన్: నిజమైన స్థితి తెల్సుకున్నాక అలానే అనిపిస్తుంది...కాని ఒకటి చేస్తే బావుంటుంది...మిమ్మల్ని శిక్షించేకన్నా, మిమ్మల్ని చెరిచిన మనుష్యులని గట్టిగా శిక్షిస్తే అంతా కట్టిపోతుంది...

స్త్రీ: ప్రపంచంలో ఎంత ప్రేమ, దయ ఉన్నాయి...ప్రపంచంలోని మగాళ్ళంతా రాక్షసులనుకొనేదాన్ని...కాని ఇవాళ... ఆయన, ఆ అబ్బాయి...ఎంత మార్పు తీసుకొచ్చేరు నాలో. నేను బృందావనం పోతాను.

ఇన్: స్వేచ్ఛ దొరికేక...

స్త్రీ: అక్కడే, ఆ కృష్ణభగవానుడి సేవ చేస్తూ మిగిలిన బతుకు గడిపేస్తాను.

ఇన్: నీ మనస్సు మంచిదే ... నాకు తెల్సు...కాని ఆ సింహాద్రిమీద నీ కెందుకంత మమకారం? వాడే దీనికంతా కారణం...నిన్నీ స్థితికి దించేడు.

స్త్రీ: ఎందుకో. ఇందాక టంతగా ఇప్పుడు సింహాద్రిని చూడాలని లేదు...

ఇన్: నిజం తెల్సుకున్నాక మాయ తెరలు విడిపోతాయి...

(కొంతసేపు మౌనం)

స్త్రీ: ఒక ప్రశ్న అడుగుతాను, ఏమీ అనుకోకుండా చెప్తారా?

ఇన్: అడుగు...

స్త్రీ: మూడేళ్ళ క్రింద మీరు నన్ను చూసేరు ... అప్పటికీ ఇప్పటికీ ఏమన్నా మార్పు కనిపిస్తోందా నాలో?

ఇన్: ఇప్పుడు నువ్వు పూర్తిగా మారిపోయేవ్ కదూ?

స్త్రీ: మనస్సు మార్పు కాదు ... ఒంట్లో ఏమన్నా మార్పు కనిపిస్తోందా?

ఇన్: నన్నెందుకడుగుతావ్ - ఆ ప్రశ్న?

స్త్రీ: ఊరికే నే...

ఇన్: నీ ముఖంలో మార్పొచ్చిందేమో అనిపిస్తోంది. అప్పటికన్న లేతగానూ, అందంగానూ ఉంది...

స్త్రీ: (సిగ్గుతో) పొగడకండి...

ఇన్: పొగడాల్సిన అవసరం నాకేమీ లేదు... చెప్పమని అడిగేవ్ కాబట్టి...

స్త్రీ: ఇప్పుడు మనస్సు తేలిగ్గా ఉంది ఎందుకో. హాయిగాకూడా ఉంది. బైట వెన్నెల ... చలి లేకుండా ఉంటే ఎంత బావుణ్ణు మీకు చలివెయ్యడం లేదూ?

ఇన్: నేనూ మనిషినే కాని మానుని కాదుగా - ఈ స్వెట్టరు, కోటు ఉన్నా చలి ఆగకుండా ఉంది ... ఈ సంవత్సరం చలి విపరీతంగా ఉంది.

స్త్రీ: ఇస్ ...ఏం గాలి...రివ్వుమని... అబ్బబ్బ...

(పళ్ళు శబ్దం చేస్తుంది చలివల్ల)

ఇన్: కిటికీలు వేసేస్తాను...

స్త్రీ: వేసినా చలిపోదు....

ఇన్: కొంత తగ్గుతుంది కదూ? (ఒక కిటికీ మూస్తాడు.)

స్త్రీ: ఇంక ఈ రాత్రి నిద్రపట్టినట్టే...?

ఇన్: కప్పుకోడానికేమీ లేదూ? నీ దగ్గర?

స్త్రీ: లేదు - అయినా అప్పుడే రెండయింది ... ఇలా కూర్చుంటే తెల్లారిపోతుంది...

ఇన్: నా రగ్గు తీసుకో... నాకీ కోటు స్వెట్టరు చాలు...

స్త్రీ: మీ రగ్గా...ఒద్దొద్దు.

ఇన్: అంతగా ఆశ్చర్యపడకు...స[illegible] లేదు...చలికి మనుష్యులు బాధపడతారన్న జ్ఞానం నాకు లేదంటావా?

స్త్రీ: మీ నిద్ర పాడుచేసుకోకండి... నే నిలా కూర్చుంటాను...

ఇన్: మొగమాట పడకు...నా కివి చాలు... బొత్తిగా కప్పుకోకుండా ఎలా నిద్రపోతావ్? ఓ గంటన్నా నిద్రలేకపోతే పొద్దున్నకి చాలా నీరసంగా ఉంటుంది...

స్త్రీ: నాకు ఫరవాలేదు ... నిద్రలేకపోవడం నా కలవాటే...ఎటొచ్చీ మీకే.. నిద్రలేకపోతే పొద్దున్న లేస్తే పని మళ్ళా...

ఇన్: ఆ వర్రీపడకు...ఉండు తెచ్చి పడేస్తాను రగ్గు...ఇంద...ఇంక పడుకో... నే నిక్కడ కూర్చుంటాను...

స్త్రీ: మీ రెలా పడుకుంటారు?

ఇన్: నేను నిద్రపోను....

స్త్రీ: ఏం? నేను పారిపోతాననే... కాపలా కాస్తారా?

ఇన్: అబ్బే. కాదు ... సాయంత్రం కొంత నిద్రపోయేను..ఇంకా నిద్రరావటం లేదు...

స్త్రీ: అది చలివల్లనే...నా కేది అక్కర్లేదు...రగ్గు మీరు కప్పుకు పడుకోండి...

ఇన్: నన్ననవసరంగా చికాకు పెట్టకు.. నామాట విను...

స్త్రీ: మీ రలా కూర్చుంటే నాకూ నిద్ర రాదు...ఎంత కప్పుకున్నా...

ఇన్: ఎందుకు బద్ధమాడాలి...నీకు కాపలాగానే ఉంటున్నాను...నువ్వు స్టేషన్లోనన్నా దిగిపోతే...?

స్త్రీ: (పకపక నవ్వుతుంది) ఆ వెర్రేమీ ఇంక లేదు...

ఇన్: సరే...ఇక పడుకో...

స్త్రీ: లేదు...ఇలా లాభంలేదు. మీరు కూర్చున్నా చలివెయ్యడం మానదుకదా... ఈ రగ్గు చాలా పొడుగ్గా ఉంది....ఒక కొస నేను లాక్కొని ఆ మూల కూర్చుని నిద్రపోగలను...ఈ కొస మీరు తీసుకొని అక్కడ కూర్చోండి.

ఇన్: నీకేం వర్రీ ... నాకేం బాధలే దంటూ ఉంటే నీకెందుకు మధ్యని బాధ...

స్త్రీ: అలా అయితే మీరగ్గు మీరు తీసుకోండి ... నేను ఈ పూట చలి ఓర్చుకోగలను...నా కలవాటే...

ఇన్: నాకు నిజంగా విసుగుపుడుతోంది.

స్త్రీ: కోపంకూడా రావచ్చు. కాని కోపంవస్తే చలిపోతుందా? నామాట వినండి...అమూల కలా ఈ కొస లాక్కోండి...

[రైల్వే పోర్టర్ల గోల - ప్రక్కనుంచి ఇంజన్ల ఒగర్పు - దూరంనుండి వాటి ఈలలు - రైలు ఆగుతుంది]

స్త్రీ: వచ్చేసింది మద్రాసు.

(టి. సి. వస్తాడు)

టి. సి: ఓయ్...కూలీ...

కూలి: బాబూ...

టి. సి: ఓయ్...నువ్వుకూడా ఇలా రా... నువ్వీపెట్టె ఆమీద వెయిటింగ్ రూంలో కూర్చోపెట్టు... పనొచ్చేదాకా అక్కడ ఉంచండి ఫరవాలేదు...

స్త్రీ: ఏమో...నాకు జంకుగా ఉంది.... మీరూ రండి...

టి. సి: అయ్యో, మీకేం బాధలేదు. మీరక్కడ ఉండండి ... ఇన్స్పెక్టర్ గారి సామాన్లు పోలీసుల కిచ్చి; నాపని పూర్తి చేసుకుని ఒక్క అరగంటలో ఒచ్చేస్తాను...

స్త్రీ: ఏమో మరి...వస్తాను. కాని మీరు వేగం రావాలి...

టి. సి: హోయ్, ఆ పెట్టె, ఆ హోల్డాలు పట్టుకో...

ఇన్: మీకో బాధ అక్కర్లే...నేనే తీసుకుంటాను.

టి. సి: ఓ ... రామారావుగారు! మీ సామాన్లని గుర్తుపట్టలేనండి...మీ ఆఫీసుకి అప్పచెప్దామనే...ఏదో డిటెక్షన్ తగిలినట్టుంది...

ఇన్: రాత్రి నిద్రపట్టలేదు ... ఒక స్టేషన్లో ఊరకనే ప్లాట్ఫారంమీద దిగేసరికి నా స్నేహితుడొకాయన రైలెక్కుతూ కనిపించేడు...ఇప్పటివరకూ వాడితో పక్క పెట్టెలో బాతాఖానీ వేసేను...ఉండ హోయ్ చంద్రశేఖర్ వస్తున్నా...(ఒక కంట ఆమెను చూస్తూ వెళ్ళిపోతాడు.)

★